వైద్యసిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

• డిప్యూటీ డీఎంహెచ్‌వో తారాసింగ్

ఉప్పునుంతల, అక్టోబర్15 : వైద్యసిబ్బంది బాధ్యతా యుతంగా రోగులకు వైద్య సేవలు అందించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో తారాసింగ్ అన్నారు. మంగళవారం జిల్లా వైద్యశాఖాధికారి స్వరాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు పీహెచ్‌సీని సందర్శించారు. ఈ సందర్భంగా దవాఖాన సిబ్బందితో సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా ఆరోగ్య ఉపకేంద్రం సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమయపాలన పాటిస్తూ కేంద్రానికి వచ్చే రోగులతో సఖ్యత కల్గి ఉండాలన్నారు. విధులపట్ల అలసత్వం నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో వైద్యాధికారిణి డాక్టర్ స్వప్న, క్లస్టర్ సిబ్బంది ఎంపీహెచ్‌వో బిక్కులాల్, మధునాయక్, డీపీఎంవో మధు, సూపర్‌వైజర్ ప్రభావతి పాల్గొన్నారు.

కార్మిక వర్గ హక్కుల సాధనకు పోరాడుదాం

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 15 : భారత కార్మికవర్గ హక్కుల కోసం పోరాడుదామని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకురాలు ఎస్‌ఎల్ పద్మ పిలుపునిచ్చారు. మంగళవారం హక్కులకు సంబంధించిన పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 20న ఐఎఫ్‌టీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టీయూసీఐలో ఐఎఫ్‌టీయూ విలీన సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సభకు కార్మికవర్గం హాజరై జయప్రదం చేయాలని కోరారు. బీజేపీ ప్రభుత్వ ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడమే కాకుండా కార్మికవర్గ హక్కులను హరించివేస్తున్నారని, పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి కార్పొరేట్ భక్షులకు అనుకూలంగా మార్చడాన్ని నిరసిస్తూ కార్మికవర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం, ఉపాధ్యక్షుడు హన్మేశ్, ప్రవీణ్, నగర నాయకులు లింగంగౌడ్, నల్లన్న, ప్రభాకర్, మహ్మద్, అఫ్జల్, వెంకటేశ్, ఎస్‌డీ నిస్సార్, నారాయణ, శంకర్, విజయ పాల్గొన్నారు.

న్యాయం చేయండి

వెల్దండ తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాధిత రైతు మాధవి

వెల్దండ, అక్టోబర్ 15 : తమ పేరుపై ఉన్న వ్యవసాయ భూమిని కొంతమంది దళారులు తన ప్రమేయం లేకుండా పట్టా మార్పిడి చేసుకున్నారని తనకు న్యాయం చేయాలని హైదరాబాద్‌కు చెందిన మాధవి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం వెల్దండ తాసీల్దార్ కార్తీక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వెల్దండ మండలం చెర్కూరు రెవెన్యూ శివారు 21 సర్వే నెంబర్‌లో తన పేరిట ఉన్న 2.100 ఎకరాల భూమి తనకు తెలియకుండానే ధరణిలో నుంచి కొంతమంది దళారులు కలిసి భూమిని వారి పేరిట చేసుకున్నారని, దీనిపై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని బాధిత రైతు మాధవి కోరారు.

పై అధికారులకు నివేదించి న్యాయం జరిగేలా చూస్తానని తాసీల్దార్ చెప్పినట్లు ఆమె వెల్లడించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చారకొండ, అక్టోబర్ 15 : మండలంలోని గోకారం గ్రామానికి చెందిన పంజుగుల లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న వెల్దండ సింగిల్‌విండో చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు రూ.20వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట వైస్‌ఎంపీపీ వెంకటేశ్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పగడాల ఆంజనేయులు, ఎర్రవెల్లి మాజీ సర్పంచ్ సాయికుమార్, నాయకులు పరశురాములు, కొండల్, సాయికుమార్, రమేశ్, రషీద్, గజ్జెశ్రీను, మహేశ్, హరి గౌడ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, VANGURU ANURADHA W/o VANGURU NARSIMHA REDDY R/o H.No: 46-117, KDR Nagar, Wanaparthy Town and Dist. T.G., Hereby declare that my name records in my passport bearing no. B6367988 as VANGURU ANURADHA W/o VANDURU NARASIMHA REDDY my husband actual and correct name as per Aadhaar card is VANGURU ANURADHA W/o VANGURU NARSIMHA REDDY Cell No: 9063756444.
NT-MBNR

CHANGE OF NAME
★ I, VANGURU NARSIMHA REDDY S/o VANGOORU PEDDA CHENNA REDDY, R/o H.No: 46-117, KDR Nagar, Wanaparthy Town and Dist.T.G., Hereby declare that my name records in my ssc memo and passport bearing no. B6367445 as VANGOORU NARASIMHA REDDY. My actual and correct name as per Aadhaar card is VANGURU NARSIMHA REDDY S/o VANGOORU PEDDA CHENNA REDDY. Cell no: 9063756444.
NT-MBNR

CHANGE OF NAME
★ SHAIK NASEERUDDIN S/o SHAIK HUSSAIN, R/o H.No.4-9-15, Vegitable Market, Narayanpet Town & Dist. my old name SHAIK NASEER S/o SHAIK HUSAIN W/o NASERA BEGUM I have changed my name as SHAIK NASEERUDDIN S/o SHAIK HUSSAIN W/o NASIRUNNISA.
NT-MBNR

WANTED
★B.Sc. Computer Freshers 2022, 2023, 2024 Batch Male Candidates కావలెను. జీతము 17,200+ అలవెన్సులు కలవు. కాంటాక్ట్ నెం: 9848169290.
NT-336728

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

భారతరత్న అబ్దుల్ కలాంకు నివాళి

• ఘనంగా జయంతి వేడుకలు

నాగర్‌కర్నూల్‌లో కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 15 : దేశ భద్రతకు అవసరమైన క్షిపణి వ్యవస్థను సృష్టించిన అద్భుతశక్తి అబ్దుల్ కలాం అని పలువురు పేర్కొన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్‌లో జిల్లా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగస్తుల సంఘం భవనంలో భారతరత్న అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 1931లో తమిళనాడులోని రామేశ్వరంలో పేద కుటుంబంలో జన్మించిన ఆయన చిన్నతనంలోనే పేపర్‌బాయ్‌గా పనిచేస్తూ తన విద్యాభ్యాసాన్ని కొనసాగించి అకుంఠిత దీక్షతో, కఠోర శ్రమతో తన విద్యాభ్యాసాన్ని కొనసాగించారన్నారు. డీఆర్‌డీవో, ఇస్రోలో అగ్ని, పృథ్వీలాంటి క్షిపణుల తయారు చేయడంలో కీలకపాత్ర వహించారన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీధర్, మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి యుగంధర్‌రెడ్డి, పాండు, వెంకట్‌రెడ్డి, శ్రీను, వీరేశలింగం, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 15 : ఏపీజే అబ్దుల్‌కలాం జయంతిని అచ్చంపేట పట్టణంలో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షుడు మహబూబ్‌అలీ అమరవీరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామన్నారు. కార్యక్రమంలో బల్మూర్ మండల అధ్యక్షుడు గౌస్‌పాషా, తాలూకా ప్రధాన కార్యదర్శి అంజి, శ్రీరాంనాయక్, వెంకటేశ్, రాజు, రఘు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ రాష్ట్రపతికి ఘననివాళి

తిమ్మాజిపేట, అక్టోబర్ 15 : మండలకేంద్రంలో మంగళవారం అబ్దుల్‌కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఉన్నత పాఠశాల దగ్గర ఉన్న ఆయన విగ్రహానికి ఎంఈవో సత్యనారాయణ శెట్టి విద్యార్థులతో కలిసి పూలమాలలు వేశారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, అక్టోబర్ 15 : ఏపీజే అబ్దుల్‌కలాం దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్పవ్యక్తి అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రావు అన్నారు. మంగళవారం కలాం జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, అక్టోబర్ 15 : మండలంలోని కారుకొండ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఏపీజే అబ్దుల్‌కలాం జయంతిని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రామకృష్ణ, ఇంద్రాణి, భాగ్యలక్ష్మి, చైతన్య, భారతి పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, అక్టోబర్ 15 : మండల కేంద్రంలో బాలుర ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఏపీజే అబ్దుల్‌కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలాం చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు వెంకటేశ్, చందన, విద్యార్థులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల, అక్టోబర్ 15 : అబ్దుల్‌కలాం జయంతిని మంగళవారం మండల కేంద్రంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా అంబట్‌పల్లి ఉన్నత పాఠశాలలో కలాం జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం బషీర్‌అహ్మద్, ఉపాధ్యాయులు పురుషోత్తం పాల్గొన్నారు.

అచ్చంపేటలో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో..

ఉప్పునుంతలలో. .

లింగాలలో ఉన్నత పాఠశాలలో..

ఉప్పునుంతల ప్రాథమిక పాఠశాలలో

బిజినేపల్లి ప్రాథమిక పాఠశాలలో

నూతన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

• విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి
• కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 15 : నూతన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ సూచించారు. మంగళవారం నూతన ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ ద్వారా పోస్టింగ్ ప్రక్రియ పూర్తి చేసి నియామక పత్రాలను ఆయన అందజేశారు. డీఎస్సీ-2024 ద్వారా జిల్లాలో ఎంపికైన 210 మంది నూతన ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా విద్యాశాఖ అధికారులు సబ్జెక్టుల వారీగా కౌన్సెలింగ్ నిర్వహించి నూతన ఉపాధ్యాయ అభ్యర్థులకు పాఠశాలల కేటాయింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపట్టి పూర్తి చేసినట్లు విద్యాధికారులు తెలిపారు. కౌన్సెలింగ్ ప్రక్రియను పరిశీలించి అభ్యర్థులకు పాఠశాలల కేటాయింపు ఉత్తర్వులను కలెక్టర్ అందజేశారు. 129 మంది ఎస్‌జీటీ ఉపాధ్యాయులను జిల్లాలో ఖాళీగా ఉన్న ప్రాథమిక పాఠశాలలకు, 13 మంది భాషాపండిత్ ఉపాధ్యాయులు, 66మంది వివిధ సబ్జెక్టుల స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను ఉన్నత పాఠశాలలకు, ఇద్దరు వ్యాయామ ఉపాధ్యాయులకు ఖాళీగా ఉన్న పాఠశాలలకు కేటాయింపుల ఉత్తర్వులను అందజేశారు. కార్యక్రమంలో అదనపుకలెక్టర్ దేవసహాయం, డీఈవో గోవిందరాజులు, నోడల్ అధికారి కుర్మయ్య, ఏసీ రాజశేఖర్‌రావు, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, సెక్టోరల్ అధికారులు వెంకటయ్య, షర్పోద్దీన్, నూరద్దీన్, మురళీధర్‌రెడ్డి, శోభారాణి, డీఎస్‌వో రాజశేఖర్‌రావు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శివప్రసాద్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లశెట్టి, వెంకటయ్య, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు పాఠశాల కేటాయింపు పత్రాలు అందజేస్తున్న కలెక్టర్ సంతోష్

బస్‌చార్జీలను తగ్గించాలి

కల్వకుర్తిరూరల్, అక్టోబర్ 15 : దసరా పండుగ సందర్భంగా పెంచిన ఆర్టీసీ బస్ చార్జీలను వెంటనే తగ్గించాలని డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము భరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై భారాన్ని మోపుతోందని విమర్శించారు. నిత్యావసరాల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో బస్‌చార్జీలు పెంచి మరింత భారాన్ని పేద మధ్యతరగతి ప్రజలపై వేస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీ అందక చాలా మంది రైతులు బ్యాంకుల చుట్టూ తిరగలేక అవస్థలు పడుతున్నారని ధ్వజమెత్తారు. సమావేశంలో సంఘం నాయకులు శ్రీను, భీమయ్య, తేజ, శ్రీనివాసులు ఉన్నారు.

రోగాల నుంచి పశువులను కాపాడుకుందాం

జిల్లా పశువైద్యాధికారి రమేశ్

రాచూర్‌లో టీకాల పంపిణీని ప్రారంభిస్తున్న డాక్టర్ రమేశ్

వెల్దండ, అక్టోబర్ 15 : రోగాలబారి నుంచి పశువులను కాపాడుకుందామని జిల్లా పశువైద్యాధికారి రమేశ్ అన్నారు. మంగళవారం మండలంలోని కొట్ర, రాచూర్ గ్రామంలో మండల పశువైద్యశాఖ ఆధ్వర్యంలో పశువులకుగాలికుంటు వ్యాధినిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని టీకాల పంపిణీని పరిశీలించారు. ప్రతిఒక్కరూ పశువులకు టీకాలు వేయించి, పశుసంపదను కాపాడుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి శ్యాంసుందర్, శ్రీనాథ్, నరేశ్‌రెడ్డి, వెంకన్న, ప్రవీణ్, సిబ్బంది శ్రీనివాసులు, గోపాలమిత్రలు వైద్యసిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలి

ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం శ్రేణులు

పెంట్లవెల్లి, అక్టోబర్ 15 : ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ మండల ప్రథమ మహాసభ హన్మంతు అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన వర్ధం పర్వతాలు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీనివాసులు మాట్లాడుతూ.. 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నీరుగార్చిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలన్నారు. అంతకుముందు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి మహాసభ ప్రాంగణంలో పార్టీ జెండాను ఆవిష్కరించి మహాసభలను ప్రారంభించారు. సమావేశంలో నాయకులు ఈశ్వర్, శ్రీనివాసులు, ఎల్లగౌడ్, తిమ్మ స్వామి, శివవర్మ, సలీం, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గామాత నిమజ్జనం

వేలంలో చీరలను దక్కించుకున్న మహిళలు

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 15 : మండలంలోని సింగారంలో మంగళవారం దుర్గామాత అమ్మవారు నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వచ్చే ఏడాది దుర్గామాతా నిర్వహణకు వర్ధం తిరుపతి, శిరీష రూ.90వేలు విరాళం ప్రకటించారు. అదేవిధంగా వీర హనుమాన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చీరలవేలంలో సత్యమయ్య రూ.10, 600, పెద్దబాలయ్య రూ.10వేలు, శ్యాంసుందర్ రూ.11వేలు, అంజనయ్య రూ.9వేలు, వర్ధం గోపాల్ 15వేలు, రమేశ్ రూ.8వేలు, పార్వతయ్య రూ.13 వేలు, సతీశ్ రూ.12,500 తిర్పతయ్య రూ.14వేలు దక్కించుకున్నారు. వచ్చేఏడాదికి విగ్రహదాత మహేశ్, చీరల దాత వెంకటయ్య, ముక్కుపుడుక దాత బోడగోపాల్ అదేవిధంగా దుర్గామాత అసోసియేషన్ ఆధ్వర్యంలో ముక్కుపుడక వేలంలో సత్యమయ్య రూ.45వేలు, చీరల వేలంలో హన్మంతు రూ.10వేలు, ఈదయ్య రూ.7,500, ఆంజనేయులు రూ.7,500, బాలనారాయణ రూ.7,001, సత్యమయ్య రూ14, 500, జంగయ్య రూ.9,000, గోర్యానాయక్, కొర్రన రేశ్ రూ.6000, నీలం శేఖర్, రూ.6000ను దక్కించుకున్నారు.

కేఎల్‌ఐ కాల్వలోపడి వ్యక్తి మృతి

బిజినేపల్లి, అక్టోబర్ 15 : ప్రమాదవశాత్తు కేఎల్‌ఐ కాల్వలోపడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని శాయిన్‌పల్లిలో మంగళవారం చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శాయిన్‌పల్లి సమీపంలోని మార్కండేయ ఎత్తిపోతల పథకం మోటార్లవద్ద గల కేఎల్‌ఐకాల్వలో వెంకటస్వామి(48) ప్రమాదవశాత్తు కాలు జారి పడినట్లు తెలిపారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రిస్క్‌టీమ్ సాయంతో మృతదేహాన్ని బయటకు తీశాడు. మృతుడికిభార్య, ముగ్గురు సంతానం ఉన్నట్లు తెలిపారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో చోరీ

ఊర్కొండ, అక్టోబర్ 15 : మండలంలోని జకినాలపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం చోరీ జరిగిందని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం తలుపులు పగులగొట్టి అందులోఉన్న రెండు గ్యాస్ సిలిండర్లు, బియ్యం, పప్పులు, నూనె తదితర వస్తువులు గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తికెళ్లినట్లు పేర్కొన్నారు.

డీసీసీబీ చైర్మన్‌కు సన్మానం

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 15 : సింగిల్‌విండో వైస్‌చైర్మన్ రాజు జిల్లా డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయంలో కలిసి బొకే అందజేసి శాలువాతో సన్మానించారు. దీంతో డీసీసీబీ చైర్మన్ తాలూకాలోని అన్ని సింగిల్‌విండో చైర్మన్లతో సమావేశం నిర్వహించి అధిక రుణాలను అందించేందుకు కృషి చేస్తానన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి

కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించాలి

కల్వకుర్తి, అక్టోబర్ 15 : ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరిధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని కల్వకుర్తి పీఏసీసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్‌రెడ్డి రైతులకు సూచించారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీసీఎస్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ఆరబెట్టి ధాన్య కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. వరి ఏ గ్రేడ్ రకానికి రూ.2,320, సాధారణ రకానికి రూ.2,300 ధర చెల్లించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ వైస్ చైర్మన్ శ్యాం, డైరెక్టర్లు రాము, పుల్లారెడ్డి, శ్రీనివాసరావు, కృష్ణగౌడ్, రాజవర్ధన్‌రెడ్డి, వెంకటయ్య, ఫరీద్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు వర్కాల భాస్కర్‌రెడ్డి, వ్యవసాయాధికారి సురేశ్, సీఈవో వెంకట్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

తిమ్మాజిపేట, అక్టోబర్ 15 : మండలంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాల పంపిణీని మంగళవారం ప్రారంభించారు. మొదటి రోజు మండలంలోని కోడుపర్తి, చేగుంట, ఆర్ సీ తండాల్లో పశువైద్యశాఖ అధికారులు పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా మొత్తం 773 పశువులకు గాలికుంట నివారణ టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారి ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పశువైద్యాధికారిణి శ్రావణి, సిబ్బంది తిరుపతయ్య, విజయ్, లలిత, యాదగిరి, శాంతయ్య, గోపాల మిత్రలు స్వామి, జగ్జీవన్, మన్మదాచారి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహాల ప్రతిష్ఠ

పూజా కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ రమ్య

కొల్లాపూర్, అక్టోబర్ 15 : నియోజకవర్గకేంద్రంలో 6వ వార్డులోని ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం గణపతి, శివలింగం, నంది, పార్వతీదేవి, నవగ్రహ, నాగులకట్ట ప్రతిష్ఠ జనసందోహం మధ్య కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలో కలశపూజ, హోమం, సత్యనారాయణ వ్రతం వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రమ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

వాల్మీకి జయంతిని జయప్రదం చేయాలి

కొల్లాపూర్, అక్టోబర్ 15 : వాల్మీకి జయంతిని గ్రామగ్రామాన ఘనంగా జరుపుకోవాలని నియోజకవర్గ వాల్మీకి సంఘం గౌరవ అధ్యక్షుడు ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం కొల్లాపూర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల 17న నిర్వహించే వాల్మీకి జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించాలన్నారు. ప్రభుత్వం కూడా వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాటు చేయాలన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కోడేరు, అక్టోబర్ 15 : మండలంలోని నర్సాయపల్లికి చెందిన వెంకటస్వామి అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీసర్పంచ్ ఎండీ అన్వర్‌పాషా మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వెంకటస్వామి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి భార్య శాంతమ్మకు రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

వరి పంట పరిశీలన

అమ్రాబాద్, అక్టోబర్ 15 : మండలంలోని మన్ననూర్‌లో వరిపంటను వ్యవసాయ విస్తరణ అధికారి సీతారాం మంగళవారం పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరికి ఆకుముడత పురుగు అధికంగా ఆశిస్తుందని ఇవి ఆకును ముడతగా చేసుకొని లోపల ఉండి ఆకు లోపలి పత్రహరితాన్ని తినడం ద్వారా ఆకు తెల్లగా మారుతాయన్నారు. ఈ పురుగు నివారణకు ఫ్లూబెండమైడ్ 50 గ్రాములు లేదా క్లోరాంత్రనిలిప్రోల్ 60ఎమ్‌ఎల్ ఎకరాకు రెండింటిలో ఏదో ఒక మందును పిచికారీ చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈవో రమేశ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

ఆలయ పనులకు భూమిపూజ చేస్తున్న చైర్మన్

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 15 : శ్రీశైల ఉత్తర ద్వారంగా బాసిల్లుతున్న ఉమామహేశ్వర క్షేత్రం కొండ కింద భోగ మహేశ్వరం పంచలింగాల ఆలయ పునర్నిర్మాణానికి మంగళవారం ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి పనులను ప్రారంభించిభూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వంశీకృష్ణ సహకారంతో పర్యాటక కేంద్రంగా ఆలయ అభివృద్ధికి పాటుపడతానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీచైర్మన్ లచ్చునాయక్, ఈవో శ్రీనివాస్‌రావు, డైరెక్టర్లు పవన్, మహేశ్‌చారి, కృష్ణ, వెంకట్, శివ, నర్సింహ, అర్చకులు వీరయ్యశాస్త్రి పాల్గొన్నారు.

దోమల నివారణపై అవగాహన

దోమల నివారణపై అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

బిజినేపల్లి, అక్టోబర్ 15 : మండలంలో కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల దోమలు వృద్ధిచెందకుండా చర్యలు తీసుకోవాలని డాక్టర్ శివకుమార్ సూచించారు. మండలంలోని వెల్గొండ, వట్టెం, శాయిన్‌పల్లి గ్రామాల్లో మంగళవారం దోమల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ దోమలు కుట్టడం వల్ల చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా, మెదడువాపు, బోధకాల వ్యాధులు సోకుతాయన్నారు. దోమల నివారణ కోసం చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడంతోపాటు దోమతెరలు వాడాలని సూచించారు. అదేవిధంగా జ్వర పీడితులు స్థానిక ప్రభుత్వ దవాఖానలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రవళి, రమేశ్‌కుమార్, అశోక్, మీనాకుమారి, బేబిఉమా, రామలింగమ్మ తదితరులు ఉన్నారు.